మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు

అలంపూర్, సెప్టెంబర్ 15 : ప్రముఖ శైవ క్షేత్రమైన అలంపూరం క్షేత్రాన్ని ఆది వారం పలువురు ప్రముఖులు దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు వారికి ఆల య మర్యాదలతో స్వాగతం పలికారు. శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధు సూదనాచారి, ప్రిన్సిపల్ సెక్రటరీ రాణీకు ముదిని తదితరులు ఉన్నారు. ఆదివారం కావడంతో భక్తులు అశేషంగా తరలివచ్చి ఆలయాలను దర్శించుకున్నారు.

అర్చకులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి

బీచుపల్లి ఆలయంలో డీవీఆర్ శర్మతో ఆలయ ఉద్యోగులు

అలంపూర్, సెప్టెంబర్ 15 : రాష్ట్రంలో ని ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న అ ర్చకులకు 010 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని అర్చక సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డీవీఆర్ శర్మ డిమాండ్ చేశారు. ఆదివారం ఉమ్మడి జిల్లాలోని పలు ఆల యాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేవాదాయ శాఖలో నాలుగు రకాల వేతన పద్ధతులు ఉన్నాయని, అర్చకులకు వేర్వేరుగా కా కుండా అందరికీ ఒకే వేతన విధానం అ మలు చేయాలని డిమాండ్ చేశారు. దేవా దాయ శాఖలో కూడా అర్చకులకు ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలన్నా రు. దేవాదాయ శాఖలో సిబ్బందికి నెల నెలా వేతనాలు ఇస్తూ అర్చకులకు ఎం దుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇం దుకు కారణమైన దేవాదాయ శాఖలో వి ధులు నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. నేటికి రెండు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయ న్నారు. అర్చకులకు ఒకే శాఖ, ఒకే వేతన విధానం అమలు కావాలన్నారు. 2017 లో కేసీఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 57 7ను విడుదల చేసిందని గుర్తుచేశారు. రా ష్ట్రంలో ని 686ఆలయాల్లో విధులు నిర్వ హిస్తున్న 5,625మంది అర్చక ఉద్యోగు లకు గ్రాంట్‌ఇన్ ఎయిడ్ పద్ధ ద్వారా వే తనాలు ఇవ్వాలని ప్రభుత్వం జీవో 577 విడుదల చేసినా 2,927మంది అర్చక ఉ ద్యోగులకు మాత్రమే వర్తింపచేశారన్నా రు. ఇంకా 1,128 మంది అర్చక ఉద్యో గులు చాలీచాలని వేతనాలతో కాలం వెళ్ల దీస్తున్నారని చెప్పారు. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల్లో బుద్ధారం, అలంపూరు, మద్దిమడుగు, బీచుపల్లి ఆలయాలను సందర్శించి ఉద్యోగులతో చర్చించి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. సమావే శంలో డీవీఆర్ శర్మతోపాటు జేఏసీ ప్రధా న కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు మారుతీ చారి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై అపోహలు వద్దు

ఎంపీకి సమస్యలు వివరిస్తున్న జూలేకల్ గ్రామస్తులు

• ఎంపీ డీకే అరుణ

కొత్తకోట,సెప్టెంబర్15 : కేంద్ర పార్ల మెంటరీ కమిటీ వక్ఫ్‌చట్టం వాటి నిర్వహ ణపై ఫిర్యాదులు స్వీకరిస్తున్న క్రమంలో విపక్ష మీడియా దీనిపై తప్పుడు ప్రచారం చేసే పని పెట్టుకుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. శనివా రం కొత్తకోటలో మాజీ ఎమ్మెల్యే రావులు రవీందర్‌నాథ్‌రెడ్డి నివాసంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వక్ఫ్ ఏర్పాటు లక్ష్యాలను పునరుద్ధరించే ల క్ష్యంగా పార్లమెంటరీ కమిటీ అభిప్రా య సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. పేద ము స్లింలకు అందాల్సిన వక్ఫ్ ప్రయోజనాలు కొంత మంది పెత్తందారుల చేతుల్లోనే ఉండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశా రు. పేద ముస్లింల ఉన్నతి కోసం దా నంగా సేకరించిన భూములు అన్యా క్రాంతం అయినట్లు ఫిర్యాదులు అందు తున్నట్లు ఆమె వివరించారు. ఈ క్రమం లో చేపట్టిన అభిప్రాయ సేకరణపై కొంద రు తప్పుడు ప్రచారానికి ప్రయత్నిస్తూ మత విద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దీనిని మానుకోవాలన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో కనీసం 60వేల మంది సభ్యులు లక్ష్యంగా సభ్య త్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఎం పీ తెలిపారు. సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు శ్రీ నివాస్‌రెడ్డి, భరత్‌భూషన్, నారాయణ మ్మ, మాధవరెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, శ్రీనివా స్‌రెడ్డి, మెయిన్, మహేశ్, బాలు, రఘు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని పలు కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన వినా యక మండపాలను దర్శించుకొని పూజ లు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ స భ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు.

ఆలయ భూములను కాపాడాలి

వడ్డేపల్లి, సెప్టెంబర్ 15 : మండలం లోని జూలేకల్ ఈశ్వరస్వామి ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఆదివారం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ అరుణకు జూలే కల్ గ్రామస్తులు వెంకటేశ్ యాదవ్, ఆంజనేయులు వినతిపత్రం అందజే శారు. ఆలయానికి సంబంధించిన 45 ఎకరాల భూములు అన్యాక్రాంతం అవు తున్నాయని, ధూపదీప నైవేద్యాలు సక్ర మంగా జరిగేలా చూడాలని కోరారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి



మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకుడు ఆంజనేయులు

అయిజ, సెప్టెంబర్ 15 : విద్య, వై ద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అఖిల పక్ష కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని కో రారు. ఆదివారం పట్టణంలో అఖిలపక్ష కమిటీ నాయకులు సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. పట్టణంలోని పీహెచ్ సీలో 30ప డకల భవన నిర్మాణాన్ని అందుబాటులో కి తీసుకొచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా మన్నారు. పట్టణంలోని ట్రాఫిక్ నియం త్రణతోపాటు అయిజ-కర్నూల్ రోడ్డు లోని కల్వర్టుల నిర్మాణాలు, అయిజ-ఎ రిగెరకు బస్సు సౌకర్యం, పోలోని వాగుపై వంతెన కో సం అధికారులు, ప్రజా ప్రతి నిధులపై ఒత్తిడి పెంచి పూర్తి చేసేలా చూస్తామని అఖిలపక్ష కమిటీ నాయ కులు పేర్కొన్నారు. సమావేశంలో అఖిల పక్ష కమిటీ నాయకులు పాల్గొన్నారు.

APGVB గాంధీచౌక్, వనపర్తిలో
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు ఆఫీస్ అద్దెకు కావలెను
గ్రౌండ్ ఫ్లోర్‌లో 1500-1800 స్క్వేర్ ఫీట్
కలిగి పార్కింగ్, నీటి సౌకర్యం ఉండవలెను.
ఆసక్తి గల వారెవరైనా 15 రోజులలో గాంధీచౌక్ దగ్గర, వనపర్తిలో
భవనము లేదా ఖాళీ స్థలం కలిగి ఉంటే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్,
గాంధీచౌక్, వనపర్తి బ్రాంచ్‌లో సంప్రదించగలరు.
బ్రాంచ్ మేనేజర్ సెల్ నెం.8331010426

నిండిన చెరువులు, కుంటలు

పాన్‌గల్‌లో అలుగుపారుతున్న పొల్కిచెరువు

• ఆనందంలో అన్నదాతలు

పాన్‌గల్, సెప్టెంబర్ 15 : మండలంలోని వివిధ గ్రామా ల్లో సాగునీటి వనరులైన చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ఈఏడాది భారీ వర్షాలు కురవడంతో పాటు భీమా, ఎంజీకేఎల్ఐ కాల్వల ద్వారా సమృద్ధిగా నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో చెరువులు, కుంటలు నిండి అలు గుపారుతున్నాయి. మండలకేంద్రంలో పొల్కిచెరువు, దామ చెరువు, సాకీచెరువు, లొద్దికుంట, కొత్తపేటలో తుమ్మల చెరు వు, మాందాపూర్‌లో వీరన్నచెరువు, అన్నారం, అన్నారం తండాలో ఊరచెరువు, నిమ్మకుంట, శంకరమ్మ చెరువు, ఆధార్‌చెరువు, బోయిని చెరువు, బుసిరెడ్డిపల్లిలో బొల్లిగట్ట చెరువు, ఊరచెరువు, కొత్తకుంట, సూరాయకుంట, గోప్లా పూర్‌లో సబినేని చెరువు, ఊరచెరువు, జమ్మాపూర్‌లో గంగి చెరువు, మురారి చెరువు, బండి చెరువు, రామన్నకుంట, చిన్నజాలికుంట, కొత్తకుంట, శాగాపూర్‌లో గుర్రం కుంట తదితర చెరువులు జలకళను సంతరించుకున్నాయి. అలాగే రేమద్దులలో కొత్తచెరువు, నల్లకుంట, వెంగళాయిచెరువు, కేతేపల్లిలో పూల్‌కుంట, రామయ్యకుంట, గుండ్ల చెరువు, నాగులకుంట, తీటకుంట, కోనమలైకుంట, ఊటకుంట, చౌటకుంట, బాపనికుంట, మల్లాయిపల్లిలో వల్లభ్‌రాయ్‌చె రువు, తిమ్మాయిచెరువు, ఈదుల చెరువు, తెల్లరాళ్లపల్లిలో ఆముదాలకుంట, పందికుంట, ఏమిరెడ్డికుంట, గొర్రెకుంట, చౌటకుంట, తొవ్వేనికుంట, కానుగలకుంట, బర్రెకుంట తది తర గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండు కుండలా మారాయి. దీంతో ఆయా గ్రామాల ఆయకట్టు కింద 25వేల ఎకరాలకుపైగా సాగులోకి వచ్చాయి. అదేవిధంగా సమీప బోరు బావుల్లో నీరు పుష్కలంగా వస్తున్నాయి. కుంటలు, చెరువులు నీటితో నిండుకుండల్లా మారడాన్ని చూసిన అన్న దాతలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వరిచేల కలుపులు తీయడంలో రైతులు నిమగ్నమయ్యారు. మరి కొన్ని ఎకరాల్లో మెట్టపంటలను ఇప్పటికే సాగు చేశారు.

ఈ ఏడాది సగటు వర్షపాతం ఎక్కువే

గట్టు, సెప్టెంబర్ 15 : గణాంకాలను పరిశీలిస్తే గతేడాది లో పోలిస్తే ఈ ఏడాది సగటు వర్షపాతం ఎక్కువే ఉంది. గతే డాది మేనెలలో 92.8మి.మీ.లు, జూన్‌లో 54.3 మి.మీ., జూలైలో 199.9మి.మీ., ఆగస్టులో 77మి.మీ., సెప్టెంబర్ లో 57మి.మీ. వర్షపాతం నమోదుకాగా ఈ ఏడాది మేలో 138.4మి.మీ., జూన్‌లో 87.8మి.మీ., జూలైలో 128.6 మి.మీ., ఆగస్టులో 382.9మి.మీ., సెప్టెంబర్ 6వ తేదీ వర కు 186.8 మి.మీ.ల వర్షపాతం మండలంలో నమోదైంది. గతేడాదితో పోలిస్తే ఈయేడాది వర్షాలు విరివిగా కురుసా యి. చాలా వరకు చెరువులు, కుంటలు నిం డాయి.

గంగమ్మ ఒడికి గణపయ్య

• ముగిసిన వినాయక ఉత్సవాలు

గద్వాలటౌన్, సెప్టెంబర్ 15 : వినాయక ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిసాయి. జిల్లా కేంద్రంలో వివిధ వార్డులు, కాలనీల్లో వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణనాథుల మండపాల్లో తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం వినాయక మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం పట్టణ పురవీ ధుల గుండా విగ్రహాలను ఊరేగించారు. అనంతరం సమీ పాన ఉన్న కృష్ణానదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. వినా యక ఊరేగింపులో యువకులు, యువతులు కేరింతలు కొ డుతూ నృత్యాలు చేశారు. స్వకుశలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేదారినాథ్ ఆలయ నమూన ఆకట్టుకుంది. అలాగే భారీ వినాయకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

గద్వాల మండలంలో అన్నదానాలు

గద్వాల రూరల్, సెప్టెంబర్ 15 : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాలం వద్ద ఆదివారం నిర్వాహ కులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే జమ్మి చేడులో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వినాయకుడి లడ్డూ వేలం నిర్వహించారు. కార్యక్రమంలో జములమ్మ ఆలయ మాజీ చైర్మన్ సతీశ్‌కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ నారాయ ణ, గట్టు రాముడు, రవి, నాగరాజు, రంగన్న, కృష్ణ, మన్యం, ఆంజనేయులు, వీరేశ్, వెంకట్రాములు పాల్గొన్నారు.

గణపయ్య వీడ్కోలికా..

ఇటిక్యాల, సెప్టెంబర్ 15 : తొమ్మిది రోజులుగా మండ పాల్లో పూజలందుకొన్న గణనాయకులను ఆదివారం నిమ జ్జనానికి తరలించారు. బీచుపల్లి పుష్కరఘాట్ చెంతకు అధిక సంఖ్యలో వినాయకులు నిమజ్జనానికి తరలివస్తు న్నాయి. 352 వినాయకులను నదిలో నిమజ్జనం చేయడం జరిగిందని ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

బీచుపల్లి పుష్కరఘాట్‌కు నిమజ్జనానికి వచ్చిన గణనాథుడి వద్ద పోలీసులు

లంబోదరుడికి ప్రత్యేక పూజలు

అయిజ, సెప్టెంబర్ 15 : వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలో గణనాథుడికి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని నర్సింహకాలనీ, కొత్త బస్టాం డ్ తదితర కాలనీల్లో ఆదివారం భక్తులు పూజలు చేశారు.

డప్పు, వాయిద్యాలతో వీడ్కోలు

పెద్దమందడి, సెప్టెంబర్ 15 : మండలంలోని దొడగుంట పల్లి గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ఆదివారం గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిదిరోజులపాటు గణనాథుడికి మహిళలు, చిన్నారులు ప్రత్యేక వంటకాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి పూజలు చేశారు.అనం తరం గణనాథుడికి ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు డప్పు, వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ వీడ్కోలు పలి కారు. కార్యక్రమంలో యువకులు, చిన్నారులు, మహిళలు, గ్రాసుస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 15: జిల్లా కేంద్రంలో కొలువు దీరిన వినాయక మండపాలను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, శారదారెడ్డి దంపతులు దర్శించుకొని గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా బైక్‌పై ర్యాలీగా వెళ్లి శనివారం అర్ధరాత్రి వరకు వినాయక మండ పాలను దర్శించుకొని పూజలు చేశారు. పట్టణంలోని 40కి పైగా వినాయక మండపాలను దర్శించుకొని ఎమ్మెల్యే దంప తులు పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, సెప్టెంబర్ 15 : వినాయక ఉత్సవాల్లో భాగంగా

దొడగుంటపల్లిలో గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

తొమ్మిదో రోజు ఆదివారం వీధుల్లోని గణనాథులు విశేష పూజలు అందుకున్నారు. మండపాల్లో అన్నదానం కార్యక్ర మాన్ని నిర్వహించారు. సాయంత్రం తర్వాత వినాయకు లను నిమజ్జనం తరలించారు.

వినాయక లడ్డూ వేలం

వడ్డేపల్లి, సెప్టెంబర్ 15 : శాంతినగర్‌లోని పలు వినాయక మండపాల్లో ఆదివారం నిర్వహించిన వేలం లో లడ్డూను పలువురు భక్తులు సొంతం చేసుకున్నారు. సీతారామాల యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద లడ్డూ వేలంలో సొం తం చేసుకున్న భక్తులు ఆదివారం ఊరేగింపుగా ఇంటికి తీసు కెళ్లారు. రామాపురం వెంకట్రాముడు, భారతి దంపతులు రూ.13వేలకు, ఆలయ చైర్మన్ శ్రీనివాస చౌదరి, కౌన్సిలర్ ధనలక్ష్మి దంపతులు శివాలయ లడ్డూను రూ.8వేలకు, ఆంజ నేయ స్వామి లడ్డును రూ.13,800లకు వేలంలో దక్కించు కున్నారు. అనంతరం విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, సెప్టెంబర్ 15 : మండలంలోని క్యాతూరులో హరిహర ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినా యకుడి నిమజ్జన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వ హించారు. వీధులగుండా శోభాయాత్ర చేపట్టారు. కార్యక్ర మంలో విగ్రహదాత నర్సింహారెడ్డి, యూత్ కమిటీ సభ్యులు,

వనపర్తిలో వినాయక మండపంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు

అలంపూర్‌లో వినాయకుడి ఊరేగింపులో యువకులు

గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, సెప్టెంబర్ 15: పట్టణంలోని పలు వార్డుల్లో వివిధ మండపాల్లో తొమ్మిదిరోజులుగా పూజలందుకుం టున్న వినాయక విగ్రహాలను నిర్వాహకులు ఆదివారం నిమజ్జనానికి తరలించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసి చిన్న పిల్లలతో ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహించి, నృత్యా లతోపాటు బొడ్డెమ్మలు, కోలాటలు వేస్తూ ఊరేగింపుతో నిమజ్జనానికి తరలించారు. ఎస్సై సురేశ్ నిమజ్జనంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులను సమన్వయ పరుస్తూ కుల సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

మర్రికుంట లడ్డూ @రూ.లక్షా 50వేలు

వనపర్తి, సెప్టెంబర్15(నమస్తే తెలంగాణ) : వనపర్తి మున్సిపల్ పరిధిలోని మర్రికుంట గణేశ్ లడ్డూను వేలంలో భక్తులు రూ.లక్షా 50వేలకు దక్కించుకున్నారు. స్థానిక కాల నీకి చెందిన గాలెమ్మ, తిరుమలయ్య కుటుంబానికి చెందిన వారసులు లడ్డూను దక్కించుకొని రికార్డుగా నిలిచారు. జిల్లా కేంద్రంలో 204 గణేశ్ మండపాలను ఏర్పాటు చేయగా వీటిలో 31విగ్రహాలను 9వరోజు ఆదివారం నిమ జ్జనం చేశారు. పట్టణంలోని వివిధ కాలనీల్లోని గణనాథు లను భారీ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. సీఐ నాగభూషణం రావు, పట్టణ ఎస్సై జయన్న ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో గణేశ్ లడ్డూను దక్కించుకున్న కుటుంబ సభ్యులు

వినాయక నిమజ్జనంలో డీజేలు వాడొద్దు

పాన్‌గల్,సెప్టెంబర్15: వినాయక నిమజ్జనంలో నిర్వా హకులు డీజేలు వాడొద్దని ఎస్సై శ్రీనివాసులు అన్నారు. ఆది వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఊరేగింపు సమ యంలో డీజే పాటలు పెట్టరాదని, ఆలయాల ముందు నిలిపి పెద్దపెద్ద శబ్దాలతో ఇతరులకు ఇబ్బందులు కలిగించొ ద్దని సూచించారు. మద్యం తాగి నిమజ్జన ఊరేగింపులో అల్ల ర్లకు పాల్పడితే కేసు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

అభినందన సభను జయప్రదం చేయాలి

అమరచింత, సెప్టెంబర్ 15: ఏబీసీడీ వర్గకరణపై సు ప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ ఈనెల 24వ తేదీన మహబూబ్ నగర్ అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించే ఏబీసీడీ వర్గక రణ అభినందన సభకు మాదిగలు అధికసంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్య దర్శి విజయ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి అభినందన సభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మహేందర్, అర్జున్‌కు మార్, చంద్రశేఖర్, కుర్మన్న, గోపాల్, భాస్కర్ ఉన్నారు.

తాగునీటి బోరు వేయించాలి

ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 15 : మండలంలోని కమా లుద్దీన్‌పూర్ గ్రామంలో మంచినీటిని సరఫరా చేసే పైపులైపు చెరువులో పగిలిపోయింది. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తింది. ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డిని గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి చెరువులో పైపులైన్ పగిలిపోవ డంతో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తాయని, అందుకని నూతన బోరు వేయించి తాగునీటి సమస్యను తీర్చాలని వినతి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

అయిజ, సెప్టెంబర్ 15 : నియోజకవర్గంలో రైతుల సంక్షే మానికి అహర్నిషలు కృషి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప అన్నారు. ఆదివారం పట్టణంలోని రైతు సంఘం ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని సన్మా నించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ.. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరకల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అయిజ సబ్ మార్కెట్‌ను అప్‌గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుమార్, డైరెక్టర్లు రంగస్వామి, సులోచన, మాజీ ఎంపీపీ ప్రకాశ్‌గౌడ్, రైతు సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, నాయకులు దేవేందర్, శ్రీధర్, జయన్న, మధుకుమార్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

గోపాల్‌పేట, సెప్టెంబర్ 15 : మండలకేంద్రంలో కొన్ని రోజుల కిందట వరప్రసాద్‌కు చెందిన ఫొటో స్టూడియో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. అందులోని వస్తువులు కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న కొల్లాపూర్, జడ్చర్ల, గద్వాల ఫొటో గ్రాఫర్స్, అధ్యక్షులు ఆది వారం దగ్ధమైన స్టూ డియోను పరిశీలించారు. కొల్లాపూర్ ఫొటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు కట్ట శ్రీనివా సులు బాధి తుడికి రూ. 5వేల ఆర్థికసాయంతో పాటు ఒక బియ్యం బస్తా అందజేశారు. అదే విధంగా జడ్చర్ల ఫొటో గ్రాఫర్ల అధ్యక్షుడు కల్యాణ్ 6 డీ కెమెరాను అందజేశారు. గద్వాల ఫొటో గాఫర్స్ అధ్యక్షులు పెద్ద బీచుపల్లి ల్యామి నే షన్ మిషన్ అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో

గోపాల్‌పేటలో ఫొటో స్టూడియో దగ్ధమైన బాధితుడు వరప్రసాద్‌కు కెమెరాను అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

కొల్లాపూర్, జడ్చర్ల, గద్వాల, గోపాల్‌పేట ఫొటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పక్షి మృతి

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 15 : జాతీయ పక్షి నెమలి మృతిచెందిన ఘటన ఆదివారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని 24వ వార్డుకు ఎక్కడి నుంచో నెమలి రాగా దానిని వీధి కుక్కలు తరుముకుంటే వెళ్తున్న క్రమంలో కాలనీవాసులు కుక్కల చెర నుంచి నెమలిని కాపాడారు . కానీ అప్పటికే నెమలిని మృతిచెందింది. వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు పోలీసులు, ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు నెమలిని స్వాధీనం చేసుకున్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

కొత్తకోట,సెప్టెంబర్ 15 : మండలంలోని అమడబా కుల గ్రామంలో లక్ష్మమ్మ, చాకలి మల్లేశ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయ కులు ఆదివారం వారి పార్థివదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్య లకు రూ. 5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో రాములుయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, శేఖర్, బీసన్న, కృష్ణ, శ్రీను ఉన్నారు.

మోక్ష గుండం ప్రతిఒక్కరికీ స్ఫూర్తి

గద్వాలటౌన్,సెప్టెంబర్ 15 : మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రతి ఒక్క ఇంజినీయర్‌కు స్ఫూర్తి ప్రదాత అని ఇంజినీయర్ జయచంద్రారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను ఇంజినీయర్, బిల్డర్స్, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఇంజినీయర్‌గా మనం ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని సమాజంలో ఎంత గుర్తింపు సాధించామన్నది ముఖ్యమన్నారు. అనంతరం సీని యర్ ఇంజినీయర్లను సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ , సీఈ మురళీధర్, ఎస్ఈ నరహరిబాబు, రిటైర్డ్ సీఈ శ్రీని వాసులు, డీఈ కిరణ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ గౌతమి, విజయ్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు మురళీధర్ తది తరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీర్స్ డే

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 15 : జిల్లా కేంద్రంలోని పాలి టెక్నిక్ కళాశాల ఆవరణలో ఆదివారం మహానీయుల స్ఫూర్తి

వనపర్తిలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి

వేదిక ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే, మోక్షగుండం విశ్వేశ్వ రయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వర య్యకు 1955లో భారతదేశపు అత్యున్నత పౌర పురస్కార మైన భారతరత్న లభించిందన్నారు. హైదరాబాద్‌కు మూసి నది వరదల నుంచి రక్షించడానికి పథకాలను రూపొందిం చడన్నారు. ఆయన చేసిన సేవలకు గానూ ఆయన జయం తిని పుర స్కరించుకొని ఇంజినీర్స్ డేను నిర్వహిస్తున్నట్లు రాజారాంప్రకాశ్ తెలిపారు. కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజాచారి, కవి శ్రేష్ఠుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నర్సిం హశర్మ, జిల్లా ఎస్సీ, ఎస్టీ మాని టరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, నాయకులు మండ్ల దేవన్ననాయుడు, బాలస్వామి నాయు డు, ఇటిక్యాల బండలయ్య, రాధ